కీసరగుట్ట ఆదాయం రూ. 77,79,525

కీసర,మార్చి12: కీసరగుట్టలో స్వామివారికి రూ.77,79,525లక్షల ఆదాయం వచ్చింది. ఈనెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. మంగళవారం దేవదాయశాఖ ఆధ్వర్యంలో కీసరగుట్ట ఆలయ ప్రాంగణమందిరంలో స్వామివారి హుండీని లెక్కించినట్లు ఆలయ ఛైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ ఈఓ నరేందర్ తెలిపారు.

నేడు నల్సార్‌లో రక్తదాన శిబిరం

శామీర్‌పేట, మార్చి 12: నల్సార్‌లో రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని సుధాకిరణ్ మంగళవారం కోరారు. నల్సార్ లా యూనివర్సిటీ శామీర్‌పేట క్యాంపస్‌లోని పీహెచ్‌సీలో బుధవారం వీపీ నర్సింహారావు మెమోరియల్ ట్రస్ట్-నల్సార్ లా యూనివర్సిటీ సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణదేవ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ విద్యుల్లతదేవి ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 12: ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని కమిషనర్ రాజేందర్‌కుమార్ అన్నారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100 శాతం ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెట్రో విస్తరణకు సహకరించాలి

మేడ్చల్, మార్చి 12: హైదరాబాద్ మెట్రో మేడ్చల్ వరకు విస్తరణ జరిగేలా సహకరించాలని మెట్రో రైలు సాధన సమితి సభ్యులు కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నెల గద్దర్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.వెన్నెలను కలిసిన వారిలో మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్ రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జార్జ్, మోహన్ రెడ్డి, నాగేశ్, అమరేందర్ రెడ్డి, బాలాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ఎమ్మెల్యే బండారి వినతి
- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన లక్ష్మారెడ్డి

గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్లు

ఉప్పల్, మార్చి 12 : నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ పనులు సత్వరం పూర్తిచేసేలా చూడాలని కోరారు. అసంపూర్తి పనులను పూర్తిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి నిధులు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి నిధులు అందజేస్తూ, సత్వరం పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ నిధులు మంజూరు కోసం అధికారులకు ఆదేశించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నేమూరి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

చర్లపల్లిటెర్మినల్ పనులు త్వరగా పూర్తి చేయాలి

చర్లపల్లి: చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం దేశంలోని ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన భారత రైల్వే అధునీకరణ పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన సందర్భంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ వర్చువల్‌గా ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఆధునీకరణ పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని,స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, రైల్వే అధికారులు ఏడీఎం శ్రీనివాస్, స్టేషన్ మాస్టర్ దిలీప్‌కుమార్, ఏకే సిన్హా, విజయ్‌కుమార్, రైల్వే బోర్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్,నాథం, నర్సింగ్‌రావు, ప్రభాకర్, నాగమణి, నాయకులు మహేశ్‌గౌడ్, బాల్‌రెడ్డి, యాదగిరి, ప్రభాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, కే.వీఎల్ఎన్ రావు, కనకయ్య, అనిల్‌కుమార్, చెన్నయ్య గౌడ్ పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

మల్లాపూర్:నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ బ్లాక్-2లో10 లక్షలు, ఓల్డ్ మల్లాపూర్‌లో రూ.27 లక్షలు, సూర్యనగర్ కాలనీలో రూ.20 లక్షలతో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో ఇంజినీరింగ్, జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రోడ్డు వెడల్పు చేయాలని కమిషనర్‌కు వినతి

మల్లాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి మల్లాపూర్ పారిశ్రామిక వాడ వరకు రోడ్డు వెడల్పు చేయాలని మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్‌కు కార్పొరేటర్‌దేవేందర్‌రెడ్డి వినతి పత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యను పరిష్కరించేందకుకృషిచేస్తానని అన్నారు.

రాజశ్రీ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి అందజేస్తున్న రాజశ్రీ కాలనీ వాసులు

ఘట్‌కేసర్,మార్చి12: ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామ పంచాయతీ పరిధిలోని రాజశ్రీ కాలని అభివృద్ధికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కృషి చేయాలని కాలనీ వాసులు మంగళవారం వినతి పత్రం అందజేశారు.కాలనీ అధ్యక్షుడు శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.కాలనిలో నీటి సమస్య ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ,కాలనిలో మరికొన్న సమస్యలు ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిని పరిష్కరించి కాలని అభివృద్ధికి ఎమ్మెల్యే చేయూతనివ్వాలని కోరారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

డబిల్‌పూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, మార్చి 12: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి సాధించాయని మేడ్చల్ ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో రూ 10 లక్షల సీడీపీ నిధులతో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎంపీపీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్, ఎంపీటీసీ హేమలత, గ్రామ ప్రత్యేక అధికారి వినూత్న, మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, గీతా భాగ్య రెడ్డి, నాయకులు అశోక్, సత్యనారాయణ, రామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, భాగ్యరెడ్డి, రాజమల్లేష్, ప్రసాద్, రాంచందర్ పాల్గొన్నారు.

అన్ని వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా..

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 12: అన్ని వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు సాయిశుక్ల కాలనీలో రూ. 7 లక్షలతో సీసీ రోడ్డు పనులు, సాయి నివాస్ కాలనీలో రూ. 4 లక్షలతో చేపట్టిన అంతర్గత మురికి కాలువ పనులకు మంగళవారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సబిత, నాయకులు ఆంజనేయులు గౌడ్(అంజన్న), నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం 7వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్‌చంద్రారెడ్డి,

ఆకట్టుకున్న సుప్రభాతం సందేశాత్మక నాటిక

మల్లాపూర్, మార్చి 12 : తెలంగాణ చలన చిత్ర టి.వి నాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో రిషాన్ సాంస్కృతిక ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ ఆంజనేయ స్వామి ప్రాంగణంలో మంగళవారం సుప్రభాతం సందేశాత్మక నాటిక ప్రదర్శన నిర్వహించారు. రక్త కన్నీరు నాగభూషనం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల కృష్ణమోహన్ రచన నటన దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రదర్శనలో జగపతి పాత్రలో ప్రధాన భూమిక వహించిన ఐరేని రమేశ్‌గౌడ్ మంచి హాస్య భావాలతో చక్కటి నటనతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ హాజరైయ్యారు. విశిష్ట అతిధులుగా డాక్టర్ వోలేటి శ్రీనివాసాచార్య, రంగస్థల నటులు జి. నెహ్రూ, సినీనిర్మాత గోపాలకృష్ణ, రాంప్రసాద్, నటీ నటులు ఐరేని రమేశ్‌గౌడ్‌తో పాటు ఎంకె.. మనుప్రియ, జంగయ్యగౌడ్, రామాయణం సత్యనారాయణ, గోవింద్ సత్యనారాయణ, పాల్గొన్నారు. అనంతరం సంస్థ ఆశయం మేరకు నటి జి. మను ప్రియకు రూ. 5116 ఆర్థిక చేయూతగా అందజేశారు.

సుప్రభాతం నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

పేద విద్యార్థినికి ఆర్థిక చేయూత

పీర్జాదిగూడ,మార్చి12: చదువు, చిత్రలేఖనంలో రాణిస్తున్న నల్గొండ జిల్లాకు చెందిన పేద విద్యార్థిని మనీషాను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను స్నేహితుల ద్వారా తెలుసుకున్న పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో రూ.50 వేల ఆర్థిక సాయాన్ని మనీషాకు అందజేశారు. కార్యక్ర మంలో కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, కొడెపోచ య్య, సుభాష్, నాయకులు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాంకేతిక, సాంస్కృతిక సంబురం పోస్టర్ విడుదల

మేడ్చల్, మార్చి 12 : ప్రతి ఏటా కళాశాలలో అక్షర పేరుతో సాంకేతిక సంస్కృతి సంబురాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. మంగళవారం ఈనెల 21న నిర్వహిస్తున్న అక్షర 2కే 24కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వసంత్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డి, కో ఆర్డినేటర్లు, విద్యార్థులు

రూ.2.93కోట్ల బడ్జెట్‌కు పాలకవర్గ ఆమోదం

మున్సిపాలిటీ సాధారణ సమావేశం

ఘట్‌కేసర్,మార్చి12: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ సాధారణ బడ్జెట్ సమావేశం మంగళవారం చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రూ.2కోట్ల,93లక్షల,60వేల బడ్జెట్‌కు పాలక వర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి వార్డుకు రూ.10లక్షల చొప్పున రూ.1 కోటి,80లక్షలను తాగు నీటి సరఫరా పైప్‌లైన్‌ల ఏర్పాటు,మరమ్మతు పనులు,రూ.20లక్షలతో డ్రైనేజీ మరమ్మతులు,రూ.10లక్షలతో రోడ్ల ప్యాచ్‌వర్కులు,రూ.10లక్షలతో జెటింగ్ మిషన్ కొనుగోలు,రూ.50లక్షలతో బకెట్ మిషన్ ఎగేంజ్,రూ.5లక్షలతో ఇతర పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.సమావేశంలో కమిషనర్ ఎండీ సాబేర్‌అలీ,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

మల్కాజిగిరి, మార్చి 12: మహిళలు అన్ని రంగాలో రాణించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం జడ్పీ స్కూల్, వెంకటాపురం డివిజన్ భూదేవినగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్సై అంబిక, డాక్టర్ శృతి, సుశీల, సుధా, సరిత, సులోచన, శారద, కృష్ణవేణి, అమృత, రమ, వసుంధర, స్వప్న, పద్మావతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.


బొల్లారం జడ్పీ స్కూల్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శుభాకాంక్షల వెల్లువ

జవహర్‌నగర్, మార్చి 12: టీఎన్‌జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన జగదీశ్వర్‌ను తెలంగాణ మున్సిపల్ యూనియన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెలంగాణ టీఎన్‌జీవో సంఘం రాష్ట్ర సంఘం ఫోరం అధ్యక్షుడు జి. ప్రభాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగోపాల్, శ్రీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జి. శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడు హల్‌చల్

నేరేడ్‌మెట్: మద్యం మత్తులో ఓ యువకుడు హల్‌చల్ చేశాడు. ఈ ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధి చోటుచేసుకుంది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం... వినాయకనగర్‌కు చెందిన తులసి పవన్‌కుమార్ (23) మద్యానికి బానిసైయ్యాడు. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి మద్యం మత్తులో కాలనీలో న్యూసెన్స్ సృష్టించాడు. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, యువకుడిని సముదాయించే ప్రయత్నం చేయగా యువకుడు పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచారు. కోర్టు నిందితుడికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు రూ.600జరిమానా విధించినట్టు ఎస్సై తెలిపారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

మల్లాపూర్, మార్చి 12 : మీర్‌పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

నిధులు మంజూరుపై హర్షం

ఉప్పల్, మార్చి 12: నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గానికి నిధుల కేటాయింపులను హర్షిస్తూ మంగళవారం ఉప్పల్‌లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారిలో నీటినిల్వల సమస్య పరిష్కారానికి రూ.2.30 కోట్లు, తదితర పనుల కోసం నిధులు తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రజితారెడ్డి, నాయకులు గిరిబాబు, తౌఫిక్, రామకృష్ణ, లక్ష్మణ్, రఘుపతిరెడ్డి, జగన్నాథ్, అమరేశ్వరీ, రఫీక్, విజయ్, దేవిరెడ్డి, ఆగంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు

ఘట్‌కేసర్,మార్చి12: ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల అభివృద్ధికి రూ.1కోటి 50లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ నాయకుడు,మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ మంగళవారం తెలిపారు. ఈ కళాశాలలోని భవనాలు శిథిలావస్థకు చేరి విద్యార్థులు కూర్చోలేని పరిస్థితి ఉందని వాటి మరమ్మతులకు, గదుల నిర్మాణాలకు జనచైతన్య సేవా సమితి, గురుకుల్ కళాశాల పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.10లక్షలతో పనులు చేయించినట్లు పేర్కొన్నారు.గురుకుల్ కళాశాల ఆవరణలోనే పాలిటెక్నిక్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తారని అన్నారు. నిధులు మంజూరీకి సహకరించిన ప్రభుత్వ పెద్దలకు యాదగిరి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడ్చల్, మార్చి 12: గుర్తు తెలియని మృతదేహం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లభ్యమైంది. మేడ్చల్ పట్టణ పరిధిలోని నవోదయ వెంచర్ పార్కులో అచేతనంగా పడి ఉన్న వ్యక్తిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు పరిశీలించగా మృతి చెందినట్టు గుర్తించారు. మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ఎవరైనా ఆచూకీ తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

గుడిసెవాసులకు అన్నదానం

ఉప్పల్, మార్చి 12: బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నాచారంలోని ఏపీ ఫుడ్స్ వారు గుడిసెవాసులకు మంగళవారం అన్నదానం చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- వాజ్‌పేయ్‌నగర్ రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జికోసం స్థల పరిశీలన
- 100 రోజుల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, మార్చి 12: మల్కాజిగిరి నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీకాలనీలో ఎమ్మెల్యేగా గెలిచి విజయవంతంగా 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్య, చెరువుల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం వినాయకనగర్ డివిజన్ వాజ్‌పెయ్‌నగర్ రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి కోసం రైల్వే అధికారి లక్ష్మారెడ్డి, రోడ్డు భవనశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్ మూర్తి, డీఈ రవీందర్, ఏఈ రంజిత్ అధికారులతో ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంతో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా అలైన్‌మెంట్ మార్పులు చేయాలని అధికారులను సూచించారు. స్పందించిన అధికారులు వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు గౌతంనగర్ డివిజన్‌లో వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ పథకం ద్వారా రైల్వేస్టేషన్ సంప్రదాయక స్థానిక ఉత్పత్తుల ప్రదర్శన విక్రయం, ఆకర్షణ కోసం వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ విక్రయాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, అంజయ్య,రాముయాదవ్, జీకే హన్మంతరావు, పరమేశ్, రమేశ్, రాజు, అనిల్ కిశోర్, శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీం, ఉపేందర్, శ్రీనివాస్, మల్లేశ్‌గౌడ్, వీఎన్ రాజు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్కాజిగిరి: బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మౌలాలి డివిజన్ సఫిల్‌గూడకు చెందిన రాజేశ్వరీ అనారోగ్యంతో ప్రైవేటు దవాఖానలో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కిందమంజూరైన రూ.1.10లక్షల ఎల్‌వోసీని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ల్యాబ్ టెక్నీషన్ ఆత్మహత్య

మల్కాజిగిరి,మార్చి 12: అనుమానాస్పద స్థితిలో ల్యాబ్ టెక్నీషన్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటకు చెందిన రాము(27), నగరానికి వచ్చి కానాజీగూడలో అద్దె ఇంట్లో ఉంటూ అల్వాల్‌లోని ఓ దవాఖానలో ల్యాబ్ టెక్నీషన్‌గా పనిచేస్తున్నాడు. కొంత కాలంగా రాము మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. సోమవారం రాత్రి డ్యూటికి వచ్చిన రాము అర్ధరాత్రి గుర్తు తెలియని ఇన్‌జెక్షన్ వేసుకొని మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. కాగా రాము మృతికి దవాఖాన యాజమాన్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు.పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురికి తరలించారు.

స్విగ్గీ డెలివరీ బాయ్ ఆత్మహత్య

మల్కాజిగిరి,మార్చి 12: అనుమానాస్పద స్థితిలో స్విగ్గీ డెలివరీ బాయ్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజీవ్ వీకర్స్ సెక్షన్‌లో నివసిస్తున్న విజయ్ (28),కొంత కాలంగా స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం తన ఇంట్లో విజయ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురికి తరలించారు.

వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి

మేడ్చల్, మార్చి 12: వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందిందని ఆరోపిస్తూ బాధితులు ఓ దవాఖాన ఎదుట ఆందోళన చేశారు. మేడ్చల్‌కు చెందిన ఓమహిళకు సోమవారం పురిటినొప్పులు రావడంతో ప్రసవం కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో ఆమె భర్త చేర్పించారు. మంగళవారం సదరు మహిళను ప్రసవం కోసం ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లారు. కొద్దిసేపటి తర్వాత కడుపులో బిడ్డచనిపోయినట్టు వైద్యులు తెలిపారు. అయితే బిడ్డకు చనిపోవడానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆమె భర్త, బంధువులు ఆరోపిస్తూ తమకు న్యాయం చేయాలంటూ దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. శిశువు మృతి కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమైన హాస్పిటల్ వైద్యురాలు సరళ వివరణ ఇస్తూ ప్రసవంలో ఏర్పడిన సంక్లిష్ట సమస్యలతో పాప చనిపోయిందన్నారు.

దవాఖానలో ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న పోలీసులు

వేర్వేరు చోట్ల నలుగురు అదృశ్యం



అదృశ్యమైన రామ్‌బీ,శ్రావణి (ఫైల్)

మేడ్చల్, మార్చి 12: వేర్వేరు చోట్ల నలుగురు అదృశ్యమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన భూషణ్ పటేల్ భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి మేడ్చల్‌కు వలసవచ్చాడు. అత్వెల్లిలో నివాసం ఉంటూ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈనెల 10వ తేదీన భూషణ్ పటేల్ మార్కెట్‌కు వచ్చి ఇంటికి వెళ్లే సరికి ఇంట్లో తన భార్య రామ్‌బీ(30) కొడుకులు ధానేశ్వర్, వీర్‌తో కన్పించలేదు. ఆయన వారి వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం మేడ్చల్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

డిఫెన్స్‌కాలనీలో..

నేరేడ్‌మెట్, మార్చి 12: డిఫెన్స్‌కాలనీలో నివాసం ఉంటున్న భానోత్ వీరన్న కూతురు శ్రావణి (20) బ్యూటీపార్లర్‌గా ఉద్యోగం చేస్తుంది. ఈనెల 11న ఇంటినుంచి బయటికు వెళ్లింది. ఆమె కోసం వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాని నేరేడ్‌మెట్ ఎస్సై సైదులుతెలిపారు.

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 12 : కాలనీలు, బస్తీలలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబు రావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని పవర్‌నగర్, చిత్తారమ్మనగర్, ఖైత్లాపూర్ గ్రామాలలో 300 ఎంఎం డయా పైప్‌లైన్ పనులు, అంజనేయనగర్‌లో 450 ఎంఎం డయా సామర్థ్యం కలిగిన పైప్‌లైన్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సలోమి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON' BLE JUNIOR CIVIL JUDGE CUM MAGISTRATE OF FIRST CLASS AT MEDCHAL DISTRICT.
S.O.P.No.02 of 2024

Between:
1) Gopala Krishna Thadam W/o late Thadam Jyothi alias Gopi Jyothi.
2) Gopi Sunjay S/o Gopi Blaraj, M/o Thadam Jyothi alias Gopi Jyothi.
3) Thadam Nithya Sir S/o. Thadam Gopala Krishna , M/o Thadam Jyothi alias Gopi Jyothi.
4) Thadam Varun Tej S/o. Thadam Gopala Krishna, M/o. Thadam Jyothi alias Gopi Jyothi, Age 2 Years (Minor) R/o. 2-2-129/11/2A. Vijaypuri Colony, Near Sai baba Temple, Uppal, Ranga Reddy-500039. All are Residential same.
...Petitioner's

AND
1) Employees Provident Fund Organization 3-4-763,Bhavaishya Nidhi Bhavan,Barkatpura Chaman,Hyderabad-500027.
2) To whomsoever it may concern
... Respondents

NOTICE
Whereas the above named Petitioners have filed the above case for seeking Succession Certificate to declare the Petitioners as Legal Heirs of deceased late Thadam Jyothi alies Gopi Jyothi who died on 11-11-2022. and the matter is posted for any claims or objections from any concerned.Hence if any persons is/ are having any claims or objections they may be appear before this Hon'ble Court on 20-03-2024, at 10:30 A.M. either in person or through an Advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in exparte.

//BY ORDER OF THE COURT//
Sd/-MOHAMMAD FEROZZEESHAN,
Advocate, Hyderabad

PUBLIC CAUTION NOTICE
The General public is here by informed that our client namely P.Raghuveer Yadav S/o. P. Ravi Yadav, Aged about: 36 Years, Occ: Business, R/o. Plot No. 126, Santoshima Nagar, Road No.4, Neredmet, Malkajgiri Mandal, Medchal District had instituted the suit for Specific Performance of sale dated 02-06-2014 and for Perpetual Injunction with O.S.No. 2097 of 2017 on the file of the Hon'ble I Addl Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri with regard to All that house bearing No. 29-609, Admeasuring 80 Sq, Yards, Situated at Vinayak Nagar, Neredmet, Malkajgiri Mandal, Medchal District, wherein Notices in the suit were served to the Defendant and Defendant had filed her Written Statement. My client had reliably came to know that the said M. Bhagya Laxmi along with her son by name Mr. BalaKrishna are trying to alienate the said property during the pendency of the suit vide OS.No. 2097 of 2017 and having known about the principles of Lis-Pendency to create multiplicity of disputes, as such the General Public are hereby cautioned not to purchase the house bearing No: 29-609, Admeasuring 80 Sq.Yards, Situated at Vinayak Nagar, Neredmet, Malkajgiri Mandal, Medchal District, during the pendency of the suit with OS.No. 2097 of 2017, on the file of the Hon'ble I Addl Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri.
Therefore we hereby informed on behalf of our client to the general public and concerned authorities at large are warned not to deal or enter into any of agreements/sales or permissions or transact with Smt. M. Bhagya Laxmi and Mr. BalaKrishna and their persons in respect of above said property, if any person or persons proceeds with the same, he/they shall be responsible for all the costs and consequences thereof.

Sd/- D.VIDYA SAGAR
E.SHRAVAN KUMAR
Associates & Advocates
Off: H.No. 28-119, Neredmet
Sec-bad-56. Ph.No. 9885966684.